హుస్నాబాద్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్

మానవ వ్యర్థాల శుద్ధీకరణ ప్లాంట్ ప్రారంభం

హుస్నాబాద్ గాంధీ జంక్షన్ సుందరీకరణ పనులకు శంకుస్థాపన

వికలాంగులకు స్కూటీలు అందజేత

గాంధీ జయంతి సందర్భంగా హుస్నాబాద్ మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు చీరల పంపిణీ చేసి సత్కరించిన మంత్రి పొన్నం ప్రభాకర్

వాయిస్ టుడే ప్రతినిధి అక్టోబర్ 3 హుస్నాబాద్ ప్రతినిధి: హుస్నాబాద్ నియోజకవర్గంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. గాంధీ జయంతి సందర్భంగా గాంధీ చౌక్ లో మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం గాంధీ జంక్షన్ సుందరీకరణ కు శంఖు స్థాపన చేశారు. వికలాంగులకు స్కూటీ లను అందజేశారు. అనంతరం హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు సమీపంలో మానవ వ్యర్థాల శుద్ధికరణ ప్లాంటును మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. పర్యావరణ హితమే దేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. హుస్నాబాద్ పట్టణంలోని ఎల్లమ్మ చెరువు మొత్తం సమీపంలో ప్రియదర్ గ్రీన్ ఎన్విరాన్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఎకరం స్థలంలో ఒక కోటి పది లక్షల వ్యయంతో నిర్మించిన మానవ వ్యర్థాల శుద్ధికరణ ప్లాంటును ఆయన ప్రారంభించారు.

అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఈ ప్లాంట్ ను అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా ప్రారంభించడం చాలా గర్వకారణంగా ఉందని అన్నారు. ప్లాంట్ లోపల మొక్కలు పెంచి ఉద్యానవనంగా తీర్చిదిద్దలని సూచించారు.నిండిన సెప్టిక్ ట్యాంకు లోని వ్యర్థాలతో ఎరువులు తయారు చేయడమే ఈ శుద్ధి ప్లాంట్ లక్ష్యమని తెలిపారు. మానవ వ్యర్థాల నుండి సాంకేతికంగా రైతులకు ఉపయోగపడే విధంగా ఎటువంటి మందులు కలపకుండా ప్రకృతి విధానం లో పరిశుభ్రంగా చేసేలా %టర్‌జూ% నీ ప్రారంభించుకున్నామని అన్నారు.దీని మీద ఎలాంటి అపోహలు అవసరం లేదని సాంకేతికంగా తెలిసిన వారు ఎవరు అపోహపడరన్నారు మానవ మల వ్యర్థాలు ఘన రూపంలో ,ద్రవ రూపంలో ఉండవని ఇక్కడ ఎలాంటి వాసన రాదని తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. బయటి వాతావరణం అపరిశుభ్రమం అవుతుందని అపోహ వద్దనీ పట్టణ ప్రజలకు అవగాహన కల్పించారు. ఎల్లమ్మ చెరువు పక్కనే ఇంకా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని,ఈ ప్రాంతమంతా హుస్నాబాద్ కేంద్రంగా టూరిజం అభివృద్ధి జరుగుతుందనీ పేర్కొన్నారు. పట్టణానికి అవసరమైన వ్యర్థాలు ఎరువులు ఇచ్చే విధంగా శుద్ధి చేసుకొని FSTP కేంద్రం ఉపయోగపడుతుందన్నారు

FSTP ఇక్కడికి తీసుకొచ్చిన వారికి పాలక మండలికి ధన్యవాదాలు తెలిపారు.హుస్నాబాద్ ప్రజల డ్రైనేజీ , సమస్య , రోడ్లు సుందరీకరణ కూడా అన్ని పూర్తి చేస్తామన్నారు. గాంధీ జయంతి ,వర్ధంతి సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులు ఒక సేవకులుగా నగర ప్రజలు అనారోగ్యం పాలు కాకుండా ఆరోగ్యంగా ఉండడానికి మన నగరాన్ని శుభ్రంగా ఉంచుతున్నారనీ వారిని అభినందించారు.మన పరిసరాలను మనం శుభ్రంగా ఉంచుకుంటే వాళ్ళకి పనిభారం తగ్గుతుందనీ సూచించారు. ప్రజలకు శుభ్రత పట్ల అవగాహన లేక మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బంది శ్రమపడుతున్నారనీ సేవకులను అందరం సన్మానం చేసుకోవాలన్నారు. 113 మంది మహిళలకు చీరలు ,సిబ్బందికి బట్టలు అందజేయడం జరుగుతుందన్నారు.గత గాంధీ వర్ధంతి సందర్భంగా కూడా సిబ్బందిని సన్మనించుకున్నామని గుర్తు చేశారు.ప్రాంతం అభివృద్ధి జరగాలంటే అన్ని రకాలుగా అందరి సహకారం కావాలన్నారు.ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి, మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజిత వెంకన్న, వైస్ చైర్ పర్సన్ ఐలేని అనిత, కమిషనర్ మల్లికార్జున్ గౌడ్, టిపిసిసి నెంబర్ కేడం లింగమూర్తి, కాంగ్రెస్ లో లీడర్,కౌన్సిలర్ చిత్తారి పద్మ రవీందర్, ప్రాజెక్టు ఆఫీసర్ రవికుమార్, మరియు కౌన్సిలర్సు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

శ్రీరామ్ నగర్ కొత్త గుండ్లపల్లి ముస్తాబైన దుర్గామాత..

విగ్రహ దాత ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అనిత దంపతులు

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట పరిధి కొత్త గుండ్లపల్లి లో శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవారు మండపాలను అందంగా ముస్తాబు చేశారు.అమ్మవారి విగ్రహ దాత ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అనిత దంపతులు. ప్రతీ ఏటా ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతాయని ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు..మండపాల ముందు తొమ్మిది రోజులు గౌరమ్మను చేసి బతుకమ్మ సంబరాలు జరుపుకుంటారు.కాలనీ మహిళలు అందరు కలిసి ఒకే డ్రెస్ కోడ్ తో బతుకమ్మ పాటలు పాడుతూ పండుగను వైభవంగా నిర్వహిస్తామని తెలిపారు.

ఘనంగా సాబీర్ పాషా జన్మదిన వేడుకలు

భద్రాద్రి కొత్తగూడెం/వాయిస్ టుడే : భద్రాద్రి కొత్తగూడెం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా జన్మదిన వేడుకలు ఉమ్మడి కారుకొండ పంచాయితీ సిపిఐ పార్టీ శ్రేణులు బుధవారం కొత్తగూడెం నందు ఘనంగా నిర్వహించారు. శాలువాలు, పూలమాలతో సాబీర్ పాష ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు బోళ్ల లక్ష్మిరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ వజ్జ ఎర్రయ్య, చంద్రగిరి ప్రసాద రావు, బైకాని కృష్ణ, యాళ్లపుల ఉపేందర్, తరాల రాజు, కళ్లెం పూర్ణ చందర్ రావు, ఓనమాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

తిలక్ వాకర్ అసోసియేషన్ 2వ వార్షికోత్సవ వేడుకలు

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి అక్టోబర్ 2 2024 (వాయిస్ టుడే) : బెల్లంపల్లి తిలక్ వాకర్ అసోసియేషన్ రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా 2వ వార్షికోత్సవ వేడుకలు బుధవారం తిలక్ మైదానంలో ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా వాకర్ అసోసియేషన్ సభ్యులు, టిపిసిసి రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ నాతరి స్వామి, ఎర్ర సువర్ణ ఉపాధ్యాయురాలు హాజరై వాకర్ అసోసియేషన్ చేస్తున్నటువంటి సేవలను కొనియాడారు. అదేవిధంగా ముందు ముందు ఇంకా బెల్లంపెల్లి నియోజకవర్గ స్థాయిలో పేద ప్రజలకు సహాయ సహకారాలు అందించాలని దానికి తోడుగా ప్రభుత్వం నుండి బెల్లంపల్లి శాసనసభ్యుల గడ్డం వినోద్ నుండి మీకు ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా తప్పకుండా శాసన సభ్యులతో మాట్లాడి అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తిలక్ వాకర్ అసోసియేషన్ మొదటగా నలుగురితో ప్రారంభమై ప్రస్తుతం 106 మంది సభ్యులు ఉండడం వారంతా ప్రతినెలా 200 రూపాయలు జమ చేసుకొని అట్టి డబ్బులతో అనేక సేవా కార్యక్రమాలు చేస్తుండడం చాలా సంతోషకరం, రిటైర్మెంట్ అయి ఇక మా పని అయిపోయింది ఇంటివద్ద రెస్ట్ తీసుకునే సమయంలో మీరు ఇంత గొప్పగా ఇతరులకు సహాయం చేసే కార్యక్రమాలు చేయడం చాలా ఆనందనియం అన్నారు. తిలక్ వాకర్ అసోసియేషన్ సభ్యులకు వారి కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడి ఆశీర్వాదంతో ఆరోగ్యంగా ఉండాలని, ఇలాగే ఇంకా సభ్యులను వాకర్ అసోసియేషన్ లో చేర్చుకొని మరిన్ని సేవా కార్యక్రమాలు చేసుకుంటూ ముందుకు పోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన మన బెల్లంపల్లి చదువుల తల్లి తిలక్ వాకర్ అసోసియేషన్ సభ్యుడైన మన గిల్లి రవికుమార్ వాళ్ళ కూతురు చతుర్విధ ఎంబిబిఎస్ లో గవర్నమెంట్ కోటలో ఫ్రీ సీట్ సంపాదించుకున్న సందర్భంగా వారికి తిలక్ వాకర్ అసోసియేషన్ వారు, టిపిసిసి రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ నాతరి స్వామి శాలువాతో సన్మానించడం జరిగింది. అదేవిధంగా వాకర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సభ్యులందరికీ రెండవ వార్షికోత్సవం సందర్భంగా జ్ఞాపకాలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి కటేవాడ నగేష్ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో తిలక్ వాకర్ అసోసియేషన్ అధ్యక్షులు రత్నం రాజం, ఉపాధ్యక్షులు రంగ రామన్న, సభ్యులు గెల్లి జయరాం యాదవ్, అరిగే రాజకుమార్, కోడి రమేష్, సంతోష్, భోగ శ్రీనివాస్, గంట శ్రీనివాస్, కందుల శ్రీనివాస్, ముత్తె వెంకటరాజం, కందుల సత్తయ్య, పురుషోత్తం సర్దా, గంగిశెట్టి శ్యామ్, చక్రపాణి, దత్తాత్రేయ శ్రీనివాస్, ఎల్క వెంకటేష్, విద్యాసాగర్, పాత భాస్కర్, బాల సతీష్, రమేష్, లింగాల రాజేశం తదితర వాకర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలు

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి అక్టోబర్ 2 2024 (వాయిస్ టుడే) : పురపాలక సంఘం కార్యాలయంలో గాంధీ జయంతి సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా వేడుకలు జరిపారు. ఇట్టి కార్యక్రమానికి మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేతా శ్రీధర్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస రావు, కౌన్సిలర్స్ తుంగపిండి సుజాత, కెమిశెట్టి సరిత, ఆస్మా షేక్, పోతురాజుల లీల, సూరం సంగీత, నీలి కృష్ణ, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయితీకి వీధి దీపాల వితరణ

10 వేల రూపాయల బల్బులను అందజేసిన బిజెపి కార్యకర్తలు

సైదాపూర్ (వాయిస్ టుడే)అక్టోబర్ 02: సైదాపూర్ మండలంలోని ఆకునూర్ గ్రామానికి చెందిన బిజెపి కార్యకర్తలు బుధవారం గ్రామపంచాయితీకి 75 వీధి దీపాలను అందజేశారు. 2024లో జరిగిన సాధారణ ఎన్నికలలో భాగంగా ఆకునూరు గ్రామంలోని బూత్ నెంబర్ 188 లో పోలైన 80% ఓట్లలో 50% పైగా ఓట్లు బిజెపికి రావడంతో ఎన్నికల ముందు కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రకటించిన విధంగా బూత్ కార్యకర్తలకు బహుమతిగా 10000/- రూపాయల ప్రోత్సాహకాన్ని అందించారు. అయితే ఆ ప్రోత్సాహకాన్ని గ్రామంలోని బిజెపి కార్యకర్తలు గ్రామాభివృద్ధి కోసం ఖర్చు చేయాలన్న సదుద్దేశంతో గ్రామపంచాయతీకి వీధి దీపాల కోసం 15 వాట్స్ విద్యుత్ బల్బులను గ్రామపంచాయతి ఇంచార్జి కార్యదర్శి కొండల్ రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి కార్యకర్తలను పలువురు గ్రామస్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ముత్యాల రమణారెడ్డి, బిజెపి హుస్నాబాద్ అసెంబ్లీ కన్వీనర్ గుర్రాల లక్ష్మారెడ్డి, బూత్ అధ్యక్షులు లక్ష్మణ్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు ఈదులకంటి శశిధర్ రెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యులు బొజ్జ ఉప్పలయ్య, కొల్ల మధు, సీనియర్ కార్యకర్తలు గుర్రాల అశోక్ రెడ్డి, కొల్ల మోహన్ రెడ్డి, కాయిత సహదేవరెడ్డి, నాగిరెడ్డి రాజిరెడ్డి,కొల్ల లింగారెడ్డి, కొల్ల సందీప్ రెడ్డి, ఆవుల శ్రీనివాస్, గంగం నాగరాజు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట:యాదగిరిగుట్ట మండల వంగపల్లి గ్రామంలో యాదగిరిగుట్ట ట్రాఫిక్ పోలీస్ వారు నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీస్,మీడియా,ఆలయ అయ్యగార్ల వారితో కలిసి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య క్రికెట్ ఆడారు.గెలుపొందిన జట్టులకు శుభాకాంక్షలు తెలిపారు.

శ్రీరామ్ నగర్ ఎస్ ఎల్ ఎన్ ఎస్ కాలేజ్ వద్ద ఘనంగా ఎంగిలి పువ్వు బతుకమ్మ సంబరాలు

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట శ్రీరామ్ నగర్ లో ఎంగిలి పువ్వుల బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు.సాంప్రదాయ వస్త్రాలతో మహిళా మణులు అందంగా తీరొక్క పువ్వులతో బతుకమ్మను పేర్చి అందరులు కలిసి శ్రీరామ్ నగర్ చౌరస్తాలో బతుకమ్మను పెట్టి బతుకమ్మ చుట్టూ తిరుగుతూ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ పాటలు పాడుతూ కోలాటం ఆడుతూ బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి.. ఈ కార్యక్రమంలో కాలనీ మహిళలు తదితరులు నటిస్తున్నారు..

డాక్టర్ ప్రకాష్ రావు నగర్ 10వ వార్డులో బతుకమ్మ సంబరాలు

వాయిస్ టుడే న్యూస్, అక్టోబర్ 02 ఘట్కేసర్ : ఘట్కేసర్ మండలం పోచారం మున్సిపాలిటీ పరిధిలోని అన్నోజిగూడ లో గల డాక్టర్ ప్రకాష్ రావు నగర్ పదవ వార్డులో ఘనంగా బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో

కాలనీ ఆడపడుచులు,పిల్లల, పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని తీరొక్క పువ్వులను సేకరించి రంగురంగుల బతుకమ్మలను పేర్చారు. మన తెలంగాణలో సాంప్రదాయకంగా తరతరాల నుండి వస్తున్నటువంటి బతుకమ్మ ఆటలను ప్రైవేటు డీజే పాటలను అనుసరించకుండా నాటి విలువైన అర్థాలతో కూడిన పాటలను పాడుకుంటూ చప్పట్లు కొడుతూ మన తెలంగాణ సంస్కృతి బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు కే.సూర్యకాంత్ రెడ్డి, సెక్రటరీ ఎస్ రఘు, ఉపాధ్యక్షులు సురేందర్ రావు, ట్రెజరర్ కార్తీక్, జాయింట్ సెక్రెటరీ తిరుమలయ్య, ఆర్గనైజేషన్ సెక్రటరీ అభిషేక్, ఆనంద్ బాబు, మరియు కమిటీ సభ్యులు కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

దోమడుగు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో

ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

అక్టోబర్ 2 2024 (వాయిస్‌టుడే): గుమ్మడిదల మండలం దోమడుగు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వేడుకలు ఈవో రాములు గాంధీ విగ్రహానికి పూలమాల నివాళు లర్పించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అభి శెట్టి రాజు రామ్ రెడ్డి మాజీ వార్డు సభ్యులు నర్సంపల్లి సుధాకర్ రెడ్డి మంగయ్య బాలకృష్ణ గౌడ్ శీను గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో రైతు మృతి

మెదక్ రూరల్: విద్యుదాఘాతంతో రైతు మృతి చెందిన ఘటన పట్టణం లోని అవుసులపల్లి లో బుధవారం సాయంత్రం చోటు చేసుకుందని గ్రామీణ ఠాణా ఏఎస్ఐ శివకుమార్ తెలిపారు. అయన తెలిపిన వివరాల ప్రకారం.... పట్టణానికి చెందిన బొయిని నర్సింలు (55) వ్యవసాయం చేసుకుంటూ కుటుంబ సభ్యులను పోషిస్తున్నాడు. రోజు మాదిరిగానే బుధవారం తన వ్యవసాయ క్షేత్రానికి వెళ్లాడు. పొలంలోని గెట్టుపై నుంచి నడుస్తుండగా పక్కనే ఉన్న విద్యుత్ నియంత్రిక సపోర్ట్ తీగకు విద్యుదఘాదం వచ్చి అక్కడికక్కడే మృతిచెందాడు . పక్కపొలం వారు గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో వారు వచ్చే లోపు మృతిచెందాడు. మృతదేహాన్ని చూసి కుటుంబ సభ్యులు బోరున విలపించారు. విషయం తెలుసుకున్న గ్రామీణ ఠాణా పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతునికి కూతురు , కుమారుడు , భార్య ఉన్నారు. ఇద్దరివీ వివరాలు అయినవి. కుమారుడు రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ తెలిపారు.